క్లుప్తంగా

ఏరియా ఆస్పత్రిలో గైనకాలజిస్టుల కొరత

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో గైనకాలజిస్టుల కొరత ఏర్పాడింది. ఈ ఆస్పత్రి జిల్లా వాసులతో పాటు సరిహద్దు రాష్ట్రాలైన ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్, ఏపీ రాష్ట్రాల నుంచి వచ్చే రోగులకు సేవలు అందిస్తోంది. 200 పడకలు ఉన్న ఈ ఆస్పత్రిలో ఐదుగురు గైనకాలజిస్టులు ఉండాల్సిన ఉండగా ముగ్గురు గైనకాలజిస్ట్ వైద్యులతో రోగులకు చికిత్సను అందిస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవల ఇద్దరు వైద్యులు తమ విధులకు రిజైన్ చేశారు. మిగిలిన ఒకరు కూడా లీవ్‌లో ఉండడంతో, ఏరియా ఆస్పత్రికి ప్రసవాల కోసం వచ్చే గర్భిణులను కొత్తగూడెం, ఖమ్మం ఆస్పత్రులకు రిఫర్ చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాధారణ ప్రసవాలపై తీసుకున్న అవగాహన చర్యల పట్ల ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగింది. నిత్యం వందల సంఖ్యలో ఏరియా ఆస్పత్రిలో ప్రసవాలు జరుగుతుంటాయి. ఈ నేపథ్యంలో ఇలా గైనకాలజిస్ట్‌లు అందుబాటులో లేకపోతే వీటి సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశం కూడా లేకపోలేదు. జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

అక్రమ కట్టడాలను కూల్చివేయాలి

దుమ్ముగూడెం: మండలంలోని లక్ష్మీనగరంలో 1/70 చట్టానికి విరుద్ధంగా గిరిజనేతరులు నిర్మించిన కట్టడాలను కూల్చివేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం కామరాజు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశాక ఆయన మాట్లాడారు. గిరిజనేతరులు కొందరు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకుని భవనాలు నిర్మిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, ఇకనైనా స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కురసం రవి, బుటారి మంగరాజు, రాజు, వెంకటేష్, రత్నమయ్య, చంటి తదితరులు పాల్గొన్నారు.

ఆదిశంకరాచార్య, రామానుజాచార్య జయంతి

భద్రాచలంఅర్బన్: భద్రాచలంలో జగద్గురు ఆదిశంకరాచార్య, భగవద్ రామానుజాచార్య స్వామివార్ల జయంతి వేడుకలను మంగళవారం భద్రాద్రి శ్రీగౌతమి బ్రాహ్మణ పురోహిత సంఘం, గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో భద్రాచలం గోదావరి స్నాన ఘట్టాల వద్ద ఘనంగా నిర్వహించారు. స్వామివార్ల చిత్రపటాలకు పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. స్వామి వార్ల నైవేద్యాన్ని భక్తులకు తీర్థప్రసాదాలుగా పంపిణీ చేశారు. గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామా వజ్జల రవికుమార్ శర్మ మాట్లాడారు. ఆర్.మావుళ్లయ్య, శ్రీకేదార్నాథ్, బి.రామాచార్యులు, ప్రతాపురం శ్రీనివాసాచార్యులు, కాకరాల శ్రీనివాస్ శర్మ, ఆర్‌వి.శ్రీనివాస్ శర్మ, ఎస్. అశోక్ కుమార్ శర్మ, చిట్టి వెంకటేశ్వర్లు, ఆర్.మహేష్, జగన్నాథాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని ఆసుపాక గ్రామంలో మంగళవారం మెగా క్రికెట్ టోర్నమెంట్ పోటీలను సర్పంచ్ కునసోతు లింగయ్య ప్రారంభించారు. గ్రామస్తుల సహకారంతో అంతరాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతిగా రూ.30,116లు, ద్వితీయ బహుమతిగా రూ.20,116లు అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. పోటీల్లో జిల్లాలోని అశ్వారావుపేట, దమ్మపేట మండలాలతోపాటు, ఏపీలోని జీలుగుమిల్లి, కుక్కునూరు, వేలేరుపాడు మండలాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు.

చట్టాలు అమలు చేయాలి

భద్రాచలంఅర్బన్: కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె. బ్రహ్మాచారి, ఏజే.రమేష్ డిమాండ్ చేశారు. మర్లపాటి రేణుక, చంద్రలీల, నకరికంటి నాగరాజుల అధ్యక్షతన జరిగిన భద్రాచలం సీఐటీయూ పట్టణ మహాసభలో వారు మాట్లాడుతూ.. లేబర్ కోడ్లను రద్దు చేసి కార్మిక సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం సంఘం పట్టణ కన్వీనర్ వైవి.రామారావు నివేదిక ప్రవేశపెట్టారు. వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి గడ్డం స్వామి, సంఘీభావ సందేశాన్ని అందించారు. సీఐటీయూ టౌన్ నాయకులు ఎంబి.నర్సారెడ్డి, బి.శరత్ బాబు, ఎస్.నాగరాజు, జి.లక్ష్మీకాంత్, ఏ.రత్నం, డి.రామకృష్ణ, కాపుల రవి, పి.శివమ్మ, లలిత, అప్పారి రాము, వేల్పూరి రాము, వెదుళ్ల శ్రీనివాస్, రమా, చంటి జాకీర్, అబ్బయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మహాసభలకు తరలిరండి

చర్ల: వచ్చే నెల 5న భద్రాచలం పట్టణంలో జరిగే గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలకు గిరిజనులంతా తరలిరావాలని సీపీఎం చర్ల మండల కమిటీ సభ్యులు మచ్చా రామారావు పిలుపునిచ్చారు. గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలోని పూజారిగూడెంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సీఐటీయూ నాయకులు సంపత్, బాలాజీ పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

- రానున్న ఎన్నికల్లో ఎగిరేది బీఆర్‌ఎస్ జెండానే..
- పార్టీ ప్లీనరీలో నాయకులు వ్యాఖ్య
- పలు రాజకీయ నిర్ణయాలపై తీర్మాణం



మణుగూరుటౌన్: మాట్లాడుతున్న మాజీ మంత్రి తుమ్మల, పక్కన విప్ కాంతారావు



మణుగూరుటౌన్: పార్టీ జెండా ఆవిష్కరించిన విప్ రేగా కాంతారావు



భద్రాచలం: మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ



అశ్వారావుపేట: సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

మణుగూరుటౌన్: భారత రాష్ట్ర సమితి గెలుపుకోసం గులాబీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని తెలంగాణ ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు అన్నారు. మంగళవారం మణుగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఆవిర్భావ నియోజకవర్గ స్థాయి ప్లీనరీలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తొలుత పార్టీ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. దేశంలో ఎక్కడాలేని అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలోనే సాధ్యమైందన్నారు. ప్లీనరీకి అధ్యక్షత వహించిన విప్ రేగా మాట్లాడుతూ.. పినపాక నియోజకవర్గ అభివృద్ధి తనతోనే జరిగిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో కార్యకర్తలు చేయాల్సిన పనుల గురించి వివరించారు. ఇప్పటి వరకు తనతోనే ఉంటూ తనపై విమర్శలు చేస్తున్న కొందరిని క్షమించేది లేదని స్పష్టం చేశారు. ప్లీనరీలో అనేక రాజకీయ తీర్మాణాలు ఆమోదింపజేశారు. కార్యక్రమంలో మణుగూరు జెడ్పీటీసీ పోశం నర్సింహారావు, పొనుగోటి కిషన్‌రావు, జిల్లా అధికార ప్రతినిధి కోలేటి భవానీ శంకర్, పీఏసీఎస్ మణుగూరు చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, మణుగూరు మండల పట్టణ అధ్యక్షులు ముత్యంబాబు, అడపా అప్పారావులతోపాటు అన్ని మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

భద్రాచలం: రానున్న ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గంలో ముమ్మాటికి ఎగిరేది బీఆర్‌ఎస్ జెండానేనని బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం భద్రాచలంలో బీఆర్‌ఎస్ జెండా పండుగను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా తొలుత పట్టణ పురవీధుల్లో బైక్ ర్యాలీ జరిపి పలు కాలనీల్లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శమన్నారు.



మణుగూరుటౌన్: ఆటపాటలతో సందడి చేస్తున్న కళాకారులు

భద్రాచలం నియోజకవర్గంలో పార్టీ గెలుపునకు నాయకులు, కార్యకర్తలు కార్యాచరణను రూపొందించి అమలు చేయాలని సూచించారు. కార్యక్రమాల్లో పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎ.తిరుపతిరావు, కె.కృష్ణమూర్తి, నాయకులు బోదెబోయిన బుచ్చయ్య, మానె రామకృష్ణ, తిప్పన సిద్దులు, అన్నెం సత్యనారాయణమూర్తి, భద్రాచలం, చర్ల, దుమ్ముగూడెం, వెంకటాపురం, వాజేడు మండలాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

అశ్వారావుపేట: 'నేనెవరికీ హాని చేసే వాడిని కాను.. మీకు మంచి జరిగిందనిపిస్తే ఆదరించండి.. మీరు ఆదరిస్తే తిరిగి ఎమ్మెల్యేనవుతా.. లేకుంటే వ్యవసాయం చేసుకుంటా..'అంటూ అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఉద్వేఘ్నంగా మాట్లాడారు. మంగళవారం అశ్వారావుపేటలో జరిగిన బీఆర్‌ఎస్ నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన ఈ మాటలు వినిపించారు. కాగా పార్టీ క్యాడర్‌కు ఎలాంటి భరోసానివ్వకపోవడంతో ఎమ్మెల్యే ప్రసంగం కార్యకర్తల్లో నిస్తేజాన్ని నింపినట్లయింది.

నీటి రక్షణతోనే మనుగడ

మణుగూరురూరల్: జల వనరులను రక్షించుకుంటేనే మానవ మనుగడ సాధ్యమవుతుందని సింగరేణి మణుగూరు ఏరియా జీఎం దుర్గం రాంచందర్ అన్నారు. ఏరియాలోని పీ.వీ.కాలనీ ఫిల్టర్ బెడ్‌వద్ద నిర్మించిన గోదావరి రక్షిత మంచినీటి సరఫరా కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. ఇందులో భాగంగానే పరిశుభ్రమైన తాగునీరు అందించేందుకు రూ.3.16కోట్లతో కేంద్రాన్ని నిర్మించినట్లు తెలిపారు. అధికారులు, నాయకులు డి.లలిత్‌కుమార్, ఎస్.రమేష్, రాజేంద్రప్రసాద్, ప్రవీణ్, ప్రభాకర్‌రావు, షబ్బీరుద్దీన్ పాల్గొన్నారు.



తాగునీటి సరఫరా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జీఎం దుర్గం రాంచందర్

భూసేకరణ పనులు నిలిపివేయాలి

దుమ్ముగూడెం: సీతమ్మ సాగర్ ప్రాజెక్టు నిర్మాణంపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చేంత వరకు భూసేకరణ నిలిపివేయాలని భూనిర్వాసితులు కోరారు. భూసేకరణ కోసం ఉన్నతాధికారులు సీతానగరం వస్తున్నారనే సమాచారంతో రైతులు పలువురు మంగళవారం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చారు. అయితే, మధ్యాహ్నం వరకు అధికారులెవరూ రాకపోవడంతో ఆర్‌ఐలు ఆదినారాయణ, లక్ష్మయ్యకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. రెండో సారి భూసేకరణ వల్ల రైతాంగం నష్టపోయే అవకాశమున్నందున భూమికి బదులు భూమి లేదా ఎకరాకు రూ.30లక్షలు పరిహారం చెల్లించాలని కోరారు. అంతేకాక పల్లవు ప్రాంత ప్రజలు ఇబ్బంది పడకుండా శరవేగంగా కరకట్ట పనులు చేపట్టాలని విన్నవించారు. సీతమ్మసాగర్ భూనిర్వాసితుల సంఘం బాధ్యులు, రైతులు కొమరం దామోదరరావు, తెల్లం హరికృష్ణ, సాగి రామచంద్ర రాజు, కొమరం బొజ్జి, తుష్టి కామరాజు, పోడియం రమేష్, సురేష్, ఆకుల లక్ష్మీపతిరావు, వెంకటరమణ, మిడియం సుభద్ర, గౌరారపు రమణమ్మ, కుమారి, తోట లక్ష్మి, వీరమ్మ పాల్గొన్నారు.



రెవెన్యూ ఉద్యోగులకు వినతిపత్రం అందజేస్తున్న భూనిర్వాసితులు

కళ్లకు గంతలు కట్టుకుని నిరసన

తమ సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్‌తో వీఓఏలు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. అందులో భాగంగా తొమ్మిదో రోజైన మంగళవారం దీక్ష శిబిరంలో కళ్లకు గంతలకు కట్టుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వీఓఏలు మాట్లాడుతూ.. ప్రభుత్వం స్పందించి ఎన్నో ఏళ్లుగా చాలిచాలని వేతనాలతో పని చేస్తున్న తమకు కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం తమపట్ల చిన్నచూపు, మొండి వైఖరిని వీడాలని అన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



మణుగూరురూరల్: కళ్లకు గంతలతో నిరసన తెలుపుతున్న వీఓఏలు



అశ్వాపురంలో..



చంద్రుగొండలో..

నర్సింగ్ వృత్తిని బాధ్యతతో నిర్వర్తించాలి

భద్రాచలంఅర్బన్: నర్సింగ్ వృత్తిలో ఎంతో బాధ్యతతో, అంకిత భావంతో విధులు నిర్వహించాలని చింతూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరిండెంట్ డాక్టర్ ఎంవి.కోటిరెడ్డి అన్నారు. మంగవాళరం మారుతి నర్సింగ్ కళాశాలలో బీఎస్సీ నర్సింగ్ విద్యార్థులు ఫేర్వెల్ పార్టీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ ఎస్ఎల్ కాంతారావు మాట్లాడుతూ.. గడిచిన 6 నెలలుగా 3 దఫాలుగా కళాశాల క్యాంపస్ ఎంపికలు నిర్వహించినట్లు, దాదాపు 90 మందికి ప్రఖ్యాత కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉద్యోగ, అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. భద్రాచలం ఏరియా ఆస్పత్రి సూపరిటెండెంట్ డాక్టర్ ఎం.రామకృష్ణ, చింతూరు డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ డీపీ.పుల్లయ్య, డాక్టర్లు బి.సుబ్బారాజు, జీవీవీ సుదర్శన్‌రావు, జయభారతి, ఎస్ఎస్పీ రామారావు, పి.రాజశేఖర్, జి.రాజా రెడ్డి, ఏ.మోహన్‌రావు, టి.సిద్దులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ ఎంవీ కోటిరెడ్డి

వైభవంగా సప్తమ వార్షికోత్సవం

మణుగూరురూరల్: మణుగూరు ఏరియా పీవీ కాలనీ సింగరేణి ప్రాంతీయ వైద్యశాలలో కొలువైన రాజరాజేశ్వరీదేవి అమ్మవారి సప్తమ వార్షికోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేయగా.. ఏరియా జీఎం దుర్గం రాంచందర్ తదితరులు దర్శించుకున్నారు. ఆస్పత్రి డీవైసీఎంఓ మేరీకుమారి, వైద్యులు శేషగిరిరావు, సురేష్, జ్యోతిర్మయి, రవికుమార్, రమణయ్య, స్పందన, మణి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

మలేరియాను నిర్మూలించాలి

అంతర్జాతీయ మలేరియా నిర్మూలనా దినోత్సవాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాల ఆధ్వర్యంలో అన్నిచోట్ల నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయా మండల కేంద్రాల్లో మంగళవారం ర్యాలీ చేపట్టి మలేరియాపై ప్రజలకు అవగాహన కల్పించారు. వైద్యాధికారులు, బాధ్యులు మాట్లాడుతూ.. మలేరియా వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, 2030లోపు మలేరియా నిర్మూలన అందరి బాధ్యత అని అన్నారు. పరిసరాల్లో మురుగునీరు, వస్తువుల్లో నీరు నిలువకుండా చూసుకోవాలని సూచించారు.

– సాక్షి నెట్‌వర్క్



భద్రాచలంఅర్బన్: ర్యాలీ నిర్వహిస్తున్న భద్రాచలం వైద్య ఆరోగ్యశాఖ అధికారులు



మణుగూరుటౌన్: ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



అన్నపురెడ్డిపల్లిలో..



దమ్మపేటలో..



అశ్వారావుపేటరూరల్: వినాయకపురంలో..



గుండాలలో..



చంద్రుగొండలో..

ఆత్మారాముడి కల్యాణం

దుమ్ముగూడెం: దుమ్ముగూడెం గ్రామంలోని ఆత్మారామచంద్రస్వామి కల్యాణాన్ని అర్చకులు మంగళవారం కనుల పండువగా నిర్వహించారు. ప్రధాన అర్చకుడు రామానుజం ఆధ్వర్యంలో మేళతాళాల నడుమ కల్యాణ తంతును నిర్వహించగా.. భక్తులు భారీగా తరలివచ్చారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ సుదర్శన్, జూనియర్ అసిస్టెంట్ కృష్ణమోహన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దంచికొట్టిన వర్షం

దుమ్ముగూడెం: మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో మంగళవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో వడగళ్ల వర్షం సుమారు గంట పాటు ఎడతెరిపిలేకుండా కురిసింది. ఉక్కపోతతో ఇబ్బందులు పడిన ప్రజలకు వాతావరణం చల్లబడడంతో ఉపశమనం లభించినప్పటికీ.. కల్లాల్లో ఆరబెట్టిన మిర్చిని రక్షించుకునేందుకు రైతులకు అవకాశం లేకుండా పోయింది.

రద్దు చేస్తామనడం రాజ్యాంగ విరుద్ధం

గుండాల: ముస్లింల రిజర్వేషన్లను రద్దు చేస్తానని చేవేళ్ల విజయ సంకల్ప సభలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా మాట్లాడడం రాజ్యాంగ విరుద్ధమని, ఆయన చేసిన వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని భారత ముస్లిం మండల కమిటీ సభ్యులు షేక్ సాహెబ్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. భారత దేశంలో పుట్టిన ముస్లింలకు బతికే స్వేచ్ఛ ఉందని, రాజకీయాల కోసం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా తెలంగాణాలో అవి పనిచేయవని స్పష్టం చేశారు.

సిద్ధులకు ఘన సన్మానం

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పెరిక కుల సంఘం నాయకుడు తిప్పన సిద్దులు సైనిక సంక్షేమ బోర్డు జిల్లా డైరెక్టర్‌గా నియమితులైన సందర్భంగా మంగళవారం పెరిక కుల సంఘం నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కుంచాల రాజారామ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో సిద్దులు అలుపెరగని పోరాటం చేశారన్నారు. రాష్ట్ర నాయకులు బొలిశెట్టి రంగారావు, శ్రీధర సర్వేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు యర్రంశెట్టి నర్సింహారావు, ప్రధాన కార్యదర్శి కట్టా నాగేంద్రబాబు, బుడగం శ్రీనివాస్, సాగర్ శ్రీను, మల్లికార్జునరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

మణుగూరుటౌన్: మణుగూరు మండలంలోని మేముసైతం మిత్రమండి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో మణుగూరు సీఐ ముత్యం రమేష్ చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభించారు. మినరల్ వాటర్‌తోపాటు చల్లటి మజ్జిగ అందజేయడం అభినందనీయమని సీఐ అన్నారు. కార్యక్రమంలో మేముసైతం మిత్ర మండలి కన్వీనర్ దోసపాటి నాగేశ్వరరావు, సెక్రటరీ మారుతీ శ్రీనివాస్, ట్రెజరర్ రంగా శ్రీనివాస్, కార్యక్రమం నిర్వాహకులు ఏడుకొండలు, మంగి మల్లికార్జున్, గోపి, నర్సింహారావు, మంచినీరు, మజ్జిగ దాత, వేణు రెస్టారెంట్ అధినేత లక్కం లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఆవిర్భావ వేడుకలు

మణుగూరురూరల్: మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో నాయకులు కుర్రి నాగేశ్వరరావు, గుడిపూడి కోటేశ్వరరావు మాట్లాడారు. ఏనిక ప్రసాద్, తాటి సరిత, మచ్చ సమ్మక్క, గుడిపూడి కోటేశ్వరరావు, ఏనిక సమ్మయ్య, పి.వెంకట్రావు, పాల్వంచ ఈశ్వరమ్మ, కణితి సత్యవతి, హేమలత, మణెమ్మ, రాములు, శ్రీను, సుధ పాల్గొన్నారు.

గుండాల: గుండాల, ఆళ్లపల్లి మండలాల్లో పార్టీ జెండాలను ఎగురవేశారు. అనంతరం నాయకులు మాట్లాడారు. రెండు మండలాల అధ్యక్ష, కార్యదర్శులు తెల్లం భాస్కర్, రవీందర్, పాయం నర్సింహారావు, బాబా, ఆళ్లపల్లి ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, ఖయ్యూం, ప్రవీన్, రవికుమార్, గడ్డం రమేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

దమ్మపేట: మండలంలోని గ్రామగ్రామాన గ్రామ శాఖ అధ్యక్షుల చేతులమీదుగా నాయకులు, కార్యకర్తల సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీ జెండాను ఎగురవేశారు. బీఆర్‌ఎస్ పార్టీ గ్రామాల్లో పూర్తి స్థాయిలో బలపడినట్లు నాయకులు తెలిపారు.

అశ్వాపురం: బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ ఆధ్వర్యంలో మండలంలో 24 గ్రామ పంచాయతీల్లో గ్రామ అధ్యక్షులు బీఆర్‌ఎస్ జెండాలు ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో పార్టీ జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణ మూర్తి ఎగురవేశారు. అనంతరం భద్రాచలంలో జరిగే సమావేశానికి పర్ణశాల నుంచి భద్రాచలం వరకు భారీ బైక్ ర్యాలీ ద్వారా తరలివెళ్లారు. ఎంపీపీ రేసు లక్ష్మి, నాయకులు కణితి రాముడు, జానీ పాషా, అపక వీర్రాజు, దామెర్ల శ్రీనివాసరావు, మోతుకురి శ్రీకాంత్, కొత్త మల్లేష్, సర్పంచ్‌లు మట్టా వెంకటేశ్వర్లు, సోడే జ్యోతి, సోడే కొండయ్య, బుక్యా చందు, కాటిబోయిన వెంకటేశ్వరరావు, ఎంపీటీసీలు తెల్లం భీమారాజు.సొసైటీ డైరెక్టర్ బొల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో పార్టీ జెండాలను ఎగుర వేశారు. సర్పంచ్‌లు పొడియం సత్యవతి, కంగాల పరమేష్, కలపాల దుర్గయ్య, ఎంపీటీసీ మారుతి లలిత, బీఆర్‌ఎస్ నాయకులు బిర్రం వెంకటేశ్వరరావు, ఉప్పల ప్రసాద్, ఉప్పల మురళి, బిర్రం ఉదయ్‌కుమార్, తమ్మిశెట్టి శ్రీను, వీర్నాల హరిప్రసాద్ పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి: అన్నపురెడ్డిపల్లి,ఎర్రగుంట గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు పార్టీ జెండాను ఎగురవేశారు. స్వీట్లు పంపిణీ చేసి, బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు భారత లాలమ్మ, వైస్ ఎంపీపీ మామిళపల్లి రామారావు,ఎంపీటీసీ కాకా సీత, కొత్తూరి వెంకటేశ్వరరావు, భూపతి నరసింహారావు, భారత రాంబాబు, ఉమా, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరకగూడెం: పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య మండల కేంద్రంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ రేగా కాళిక, నాయకులు కొంపెల్లి పెద రామలింగం, సత్యనారయణ, నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చంద్రుగొండ: మండల కేంద్రం ప్రధాన సెంటర్‌లోని బీఆర్‌ఎస్ స్థూపం వద్ద మండల అధ్యక్షుడు దార వెంకటేశ్వరరావు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఉప్పతల ఏడుకొండలు, ఎస్డీ రసూల్, మెడా మోహన్‌రావు, గాదే శివప్రసాద్, భూపతి శ్రీనివాసరావు, సీహెచ్ రామరాజు, సూరా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బూర్గంపాడు: అన్ని గ్రామాలలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, మండల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ జెండాను ఎగురవేశారు. లక్ష్మీపురంలో జెడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత, మోతెలో సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, రామాపురంలో ఏఎమ్‌సీ చైర్మన్ పాడియం ముత్యాలమ్మ, సారపాకలో పార్టీ మండల అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్ గోపిరెడ్డి రమణారెడ్డి, జలగం జగదీష్, పట్టణ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాస్, బూర్గంపాడు పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, పట్టణ అధ్యక్షుడు సొహైల్‌పాషా పాల్గొన్నారు.



బూర్గంపాడు: లక్ష్మీపురంలో బీఆర్‌ఎస్ జెండాను ఎగురవేసిన జెడ్పీటీసీ శ్రీలత



అశ్వాపురం: మండలంలోని మనుబోతులగూడెంలో జెండా ఆవిష్కరణ..